

నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన చర్యలు


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 17 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## 3 కిలోల గంజాయి పట్టివేత



**ప్రజాపక్షం/జైనూర్ :** మత్తు పదార్థాల నియంత్రణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి, ప్రభుత్వ నిషేదిత ఇతర మత్తు పానీయాల రవాణా, అమ్మకం, తయారీ చేపట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్ అన్నారు. మంగళవారం జైనూర్ మండలంలోని గౌరీ కొలంగూడ గ్రామంలోని ఆత్రం భీం రావు ఇంట్లో 3 కిలోల ఎండు గంజాయి పట్టుకున్నట్లు జైనూర్ ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా, విక్రయం, వినియోగం, పెంపు చట్ట విరుద్ధం అని, ప్రభుత్వ నిషేదిత కార్యకలాపాలకు పాల్పడిన, పోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తును ప్రణాళిక బద్దంగా తీర్చుదిద్దుకోవాలని, మత్తు పదార్థాల వినియోగంతో జీవితం నాశనం అవుతుందని, కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని తెలిపారు. మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు సంబంధించిన సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన గంజాయిని పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నింధితునిపై కేసులు నమోదు చేశామని వెల్లడించారు.

## విద్యార్థి ఆత్మహత్యకు పూర్తి నివేదిక అందజేయాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** విద్యార్థి ఆత్మహత్య ఘటనకు సంబంధించి పూర్తీ నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బాసర ఐఐఐటీ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థ ఆత్మహత్య బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో జరిగిన ఘటనలు, తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని అన్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి 6065 మంది విద్యార్థుల బృందాలకు ఒక ఫ్యాకల్టీని కేటాయించాలని, క్రమం తప్పకుండా విద్యార్థులను కలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కౌన్సెలింగ్ విభాగాన్ని బలోపేతం చేయాలని, కౌన్సెలింగ్ సెషన్‌లను నిర్వహించాలని సూచించారు. హాస్టల్ కారిడార్లలో సీసీ టీవీలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బైంసా ఎఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐఐఐటి వివిధ విభాగాల అధికారులు మహేష్, చంద్రశేఖర్, పావని, వినోద్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

**పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు**

పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని ఈద్‌గాం,శివాజీ చౌక్‌లలోని కుడళ్లను,డ్రైనేజిలను పరిశీలించి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రధాన్యతనివ్వాలని పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.పట్టణంలోని ప్రతి ఇంటినుండి తడి,పోడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. ప్రధాన కూడళ్ళు,రహదారులు,డ్రైనేజిలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. రోడ్లపై చెత్త వేస్తే షాప్, హోటల్, మాల్స్, హాస్పిటల్స్ యజమానులపై అపరదా రుసుము విధించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వందశాతం ఆస్తి పన్ను వసూలును పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,మున్సిపల్ కమిషనర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



వేములవాడ డిఎస్‌పి నాగేంద్రచారి

**ప్రజాపక్షం/వేములవాడ :** నేరాల నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుంది అని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం మంగళవారం రోజున ఉదయం వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని డిఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్ర చారి మట్లాడుతూ, ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ కార్యక్రంమ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 40 ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం జరిగిందని సబంధించిన వాహన దారులకు సరైన పత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చు అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. పజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని తరుచుగా నిర్వహిస్తామని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి, పోలీస్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

### పట్టువస్త్రాలు సమర్పించనున్న కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 27 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. సీతారాముల కళ్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆలయ చరిత్ర రామాయణంతో ముడిపడి ఉంది. త్రేతా యుగంలో రాముడు, లక్ష్మణుడు, సీతా అరణ్య వాసం చేస్తూ ఇక్కడ సేద తీరుతున్న సమయంలో తన తండ్రి దశరథ మహారాజు మరణ వార్త తెలిసింది. ఇక్కడి ఇల్లంద వృక్షం పలుకులతో శ్రీరాముడు తన తండ్రికి శ్రాద్ధ కర్మలు జరిపించారని ఆలయ పూజారులు తెలిపారు. అప్పటి నుంచి ఈ గ్రామానికి ఇల్లందకుంట అని పేరు పెట్టారు. ఇల్లందకుంట ఆలయంలో సీతారాచంద్రులను దేవుడిగా అభివర్ణిస్తారు. ఆలయ ఉత్సవ మూర్తులకు పుట్టుమచ్చలు ఉండడం ఇక్కడి ప్రత్యేకత. రాముడు అరణ్యవాసంలో భాగంగా ఇక్కడ 13 రోజులు ఈ పరిసర గ్రామాల్లో సంతరించాడని పెద్దలు చెబుతారు. బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి అభిషేక్ మొహంతి, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు. హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, ఏసిపి శ్రీనివాస్ స్థానిక అధికారులచే సమీక్ష సమావేశాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు లక్షకు పైగా భక్తులు హాజరుకానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సదుపాయం అందించేందుకు 108,104 వాహనాలను అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ , ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్ ఆద్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 18 సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం : ఆలయ ఇఒ**



ఇల్లందకుంట సీతారాచంద్ర స్వామి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆద్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలి.

## కాంగ్రెస్‌లో చేరికలు



ప్రజాపక్షం /కెరమేరి : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అన్నారు. మంగళవారం కెరమేరి మండలంలోని పెద్ద సాకడ గ్రామంలోని మోడీ మాజీ సర్పంచ్ పెందోర్ జలపతి రావు తో పాటు 50 మంది జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆత్రం కుసుంబ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ హైమ్మద్, మాజీ జడ్‌పిటిసి ఆత్రం లక్ష్మ ణ్ ,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు దండుగుల శ్రీనివాస్, మహిళా నాయకురాలు ఇంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు నాయక్, నగేష్, రమేష్, కొత్రంగే తిరుపతి, రాథోడ్ గోపి, సోంజీ పటేల్, పెందోర్ వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణపై అవగాహన



ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ : బాల్యవివాహాల నిరోధం, అనర్ధాలపై కాగజ్ నగర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కోసిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సరోజినీ దేవి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, బాల్య వివాహాలు నిర్వహించే వారిపై కేసులు వంటి వాటి పై అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే సమీపంలో అంగన్‌వాడీ సెంటర్ బాధ్యులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమములో ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యుటి గంగాభవాని, విజయ లక్ష్మి, ఉదయ భారతి, చిన్నారి బాల రక్షక్ భవన్ ఆసిఫాబాద్ సిబ్బంది జమున , రవళి, గ్రామపంచాయతీ కార్యదర్శి,తల్లులు, కిషోర్ బాలికలు,అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

### జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

ప్రజాపక్షం/కుంటాల : గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మేధానపూర్,ఓలా,అంబుగాం గ్రామాలలో పర్యటించి మాట్లాడారు.గ్రామాల్లో పరుశుధ్యం పై ప్రత్యేక దృష్టి సరించాలని సూచించారు.ఎండాకాలం దృశ్య నర్సరీలో మొక్కలకు ప్రతి రోజు మూడు పూటల నీళ్ళు పట్టించాలని పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పలు వార్డులలో నీటి సమస్యను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు.ఆయన వెంట ఎంపీడీఓ రహీం,ఆర్.డబ్ల్యు ఎస్ శ్రీనివాస్,గ్రిడ్ ఏఈ కమల్,పంచాయతీ కార్యదర్శి యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అంశాన్ని చదివి, అర్థం చేసుకుని, అవగాహన పెంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు ప్రతి అంశాన్ని చదివి, అర్థం చేసుకొని, అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఎకెఎస్, ఐఎఎస్ అకాడమీహైదరాబాద్ ద్వారా అవగాహన, నమూనా పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జ్ బి.రాహుల్, తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శ్రీనివాసన్, అకాడమీ ప్రతినిధి హర్షలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించనున్న వివిధ గ్రూపుల పరీక్షలు, డిఎస్‌సి, ఇతర ఉద్యోగాలకు సంబంధిత పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఏకాగ్రత, పట్టుదలతో చదవాలని, సి ఇందుకొరకు అభ్యర్థులకు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు జిల్లా యంత్రాంగం తరుపున కల్పించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో ఎకెఎస్, ఐఎఎస్ అకాడమీ హైదరాబాద్ ద్వారా అందిస్తున్న ఉచిత సేవను సద్వినియోగం చేసుకోవాలని, నమూనా/మాదిరి పరీక్షలకు హాజరై పరీక్షా విధానాన్ని తెలుసుకొని ఉద్యోగాలు సాధించాలని అన్నారు. అనంతరం అకాడమీ ద్వారా గ్రూప్ పరీక్షల సిలబస్ ప్రతులను, నమూనా పరీక్షా పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎ.వి.ఎన్. రాజు, గ్రంథ పాలకులు ఎస్.మురళి, సిబ్బంది కృతిన్, సంపత్, చక్రవర్తి, జిల్లా గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాల అధికారులు, సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాలదుస్తులను విప్పించిన పాఠశాల సిబ్బంది



ప్రజాపక్షం/ దండేపల్లి : దండేపల్లి మండలం కన్నేపల్లి గ్రామంలోని మథర్ థెరిస్సా పాఠశాలలో హనుమాన్ మాలదారణ చేసి పాఠశాలకు హాజరైన విద్యార్థి దుస్తులు విప్పించడంపై కోపోద్రిక్తులైన హనుమాన్ స్వాములు పాఠశాలపై దాడి చేయడంతో పాటుగా లక్సెట్టిపేటకరీంనగర్ రహదారితో పాటు పాఠశాల ఆవరణలో రాస్తారోకో నిర్వహించారు. కన్నేపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు హనుమాన్ మాల ధరించారు. మంగళవారం పరీక్ష రాసేందుకు పాఠశాలకు రాగా పాఠశాల మేనేజర్ తమ సిద్ధాంతం ప్రకారం పాఠశాల యూనిఫాం తప్పనిసరి అని, యూనిఫాం ఉంటేనే పరీక్ష రాయనిస్తామని విద్యార్థులను బెదిరించి హనుమాన మాలాదారణ దుస్తులు విప్పించడం జరిగింది. విషయం తెలుసుకున్న హనుమాన్ స్వాములు భారీగా పాఠశాలకు సిబ్బందితో వాగ్వాద్దానికి దిగారు. దుస్తులు విప్పించిన మేనేజర్ వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మేనేజర్ రాకపోవడంతో కోపోద్రిక్తులైన స్వాములు పాఠశాల కిటికిల అద్దాలు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న లక్సెట్టిపేట సిఐ నరేందర్, దండేపల్లి ఎస్ఐ స్వరూప్ రాజ్ సిబ్బందితో వచ్చి స్వాములకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించిన స్వాములు క్షమాపణ చెప్పేంతవరకు తమ ఆందోళన విరమించబోమని భీష్మించుకున్నారు. మంచిర్యాల ఎసిపి ప్రకాశ్ అదనపు సిబ్బంది తో వచ్చి పరిస్థితి అదుపు చేయడానికి ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ వచ్చి మండల విద్యాధికారి కాసుల రవీంధర్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన జిల్లా విద్యాశాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడి షోకాజ్ నోటిస్ ఇచ్చిన స్వాములు శాంతించకపోవడంతో డిసిపి స్వాములతో మాట్లాడి సంఘటన బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిసిపి హామీ మేరకు స్వాములు శాంతించి ఆందోళన విరమించారు. సుమారుగా నాలుగు గంటల పాటు ఆందోళన, రాస్తారోకో నిర్వహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## ఎంపి అభ్యర్థి గెలుపునకు కృషి

### డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్



ప్రజాపక్షం/ జైనూర్: ఎంపి అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్ అన్నారు. మంగళవారం జైనూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ ఎంపి అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక కార్యకర్త వంద ఏనుగుల బలంతో పనిచేసేలా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి యుద్ధానికి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకుడు దండుగుల శ్రీనివాస్, అసిఫాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి. మునీర్ అహేమద్, జైనూర్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అయ్యుబ్ ఖాన్, పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్, జైనూర్ కో అప్షన్ సభ్యులు ఫెరోజ్ ఖాన్, షన్ రైస్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ జమీల్, జైనూర్ మండల మాజీ వైస్ ఎంపిపి షేక్ రసీద్, సిర్పూర్యు, లింగాపూర్ మండల అధ్యక్షులు, నాయకులు అహేమద్ ఖాన్, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/దిల్వార్పూర్ : ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యములో ఈ రోజు దిలావార్ పూర్ మండల సిర్గాపూర్ బస్టాండ్ లో రోడ్డు భద్రత పై అవగాహణ సదస్సు ఏర్పాటు చేశారు.బైక్ పై వెళ్తున్న వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి బైక్ నడపాలని మీ కుటుంబం మీ పై ఆధారపడి ఉందని కార్లు నడిపేవారు క్రమంగా సీటు బెల్టు ధరించి రహదారుల సూచనలు సలహాలు పాతటించాలని ఆర్టీసీ సిబ్బంది ఎల్.నర్సయ్య,సేఫ్టీ వార్డెన్ రాజన్న కోరారు.ఆర్టీసీ ప్రతి బస్సులో జి.పి.ఎస్.సిస్టమ్ అమలులో ఉందని ప్రతి ఒక్కరు మీ ఆన్ రైడ్ ఫోన్ లో ఆర్టీసీ గమ్యం ఆప్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.పల్లెవెలుగు,ఎక్స్‌ప్రెస్,సూపర్ లగ్జేరి,రాజధాని,లహరి ఏ బస్సు అయినా కాని మీరు ఎక్క వలసిన బస్సు ఎప్పుడు వస్తుంది ఎక్కడి వరకు వచ్చింది గమ్యం ఆప్ ద్వారా తెలుసుకోవచ్చని,మీ కుటుంబ సభ్యులను మీరు బస్సు ఎక్కిస్తే గమ్యం చేరుకున్నారా లేదా ఈ ఆప్ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి సురక్షితంగా గమ్యం చేరండి,ఆర్టీసీ ఆదరించండి అని అవగాహనా కలిపించారు.




## బోథ్ వార సంతలో కాంగ్రెస్ ప్రచారం



ప్రజాపక్షం/బోథ్ : పార్లమెంటు కు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆత్రం సుగుణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బోథ్ వారసంతలో ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు దేశ వ్యాప్తంగా ప్రతి ఓటరుకు చేరే విధంగా పార్టీ ప్రచారం నిర్వహిస్తామని వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ని ప్రజల ముందు ఉంచి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుపుల చంటి, షేక్ నాసర్ అహ్మద్, జి.గంగాధర్, వి.సురేందర్, బోజన్న, అబూద్, అంజయ్య, రహీం, కుర్మె గంగారాం, పిడిగెల బోజన్న తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామ శోభాయాత్ర



ప్రజాపక్షం/ ఇచ్చోడ : శ్రీరామ నవమి పర్వదినంను పురస్కరించుకు ని మంగళవారం మండల కేంద్రమైన ఇచ్చోడలోని భక్తులు కన్నుల పండువగా శ్రీరామ శోభయాత్ర నిర్వహించారు. పల్లకిలో శ్రీరాము డు, సీతా, హనుమంతుడి విగ్రహాలను ప్రతిష్టించారు. రామనామ స్మరణతో భక్తి గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ అలరించారు. ఇచ్చోడ నుంచి బాబుల్ డోల్ గుట్ట సమీపంలోని శ్రీ రామ లక్ష్మ ణ ఆలయం వరకు పల్లకిని ఊరేగిస్తూ శోభయాత్రను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భక్తులు బొడ్డు శ్రీనివాస్, రాజు, ప్రశాంత్, ముక్క శ్రీనివాస్ నివాస్, కుంట ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిల్లు ఆమోదానికి కృషి చేయాలి

ప్రజాపక్షం / నస్పూర్ : గడిచిన పదేళ్లలో రూ.49666 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సింగరేణి సంస్థ వివిధ పన్నుల రూపంలో చెల్లిస్తుందని సింగరేణి కాలరీస్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ డేగల ప్రవీణ్ కుమార్ అన్నారు. అంతేకాక కార్మికుల కష్టార్జితం నుండి 3 మాసాల వేతనం, అధికారుల నుండి 5 మాసాల జీతం ఆదాయ పన్ను రూపంలో కట్టవలసి వస్తుందని అన్నారు. ఈ విధానంలో ఏదో ఒకటి మాత్రమే చెల్లించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేస్తే బాగుంటుందని అన్నారు. ఆదాయ పన్నును తగ్గించడం వలన కార్మికులకు కొంత వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.

## ఆర్‌కె న్యూటెక్ ఫిట్ కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ లోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో ఆర్‌కె న్యూటెక్ ఫిట్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఫిట్ కార్యదర్శిగా పెరుక సదానందం, అసిస్టెంట్ కార్యదర్శిగా అరిగే సందీప్ కుమార్, ఆర్గనైజర్ ముచ్చకుర్తి రమేష్, సి రిలే బాధ్యులు ఎం. రవికుమార్, బి రిలే బాధ్యులు ఆర్గనైజర్ అంకం రాజేష్, జనరల్ మజ్దూర్ బాధ్యులు బోడ రాంజీ, డి రిలే బాధ్యులు రాజగోపాల్, జనరల్ షిఫ్ట్ సపోర్ట్‌మెంట్ బాధ్యులు చీకటి జనార్ధన్, ఎలక్ట్రికల్ బాధ్యులు రహీమ్ ఖాన్ ,చీఫ్ అడ్వైజర్ ఆసంపల్లి అశోక్ ,అడ్వైజర్ సంఘం రాజయ్య ,అజయ్, సభ్యులు జె. ప్రవీణ్ కుమార్, ఇజగిరి ప్రకాష్, అనిల్, అభిలాష్, పుల్లారావు, సతీష్, వెన్నెల దేవి తిరుపతి, అంకం లింగమూర్తి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫిట్ కార్యదర్శి పెరుక సదానందం మాట్లాడుతూ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, వాటి పరిష్కారానికి యాజమాన్యంతో చర్చించి వాటి సాధనకు కృషి చేస్తానన్నారు.

## ఎంపిగా జీవన్‌రెడ్డిని గెలిపించుకుందాం

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి: కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అందరం కలిసికట్టుగా పని చేసి నిజామాబాద్ ఎంపీగా తాటిపర్తి జీవన్‌రెడ్డిని గెలిపించుకుందామని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని 47,48 వార్డుల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా చైర్ పర్సన్ జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం,తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు తాటిపర్తి రామచంద్రారెడ్డి తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, విజయలక్ష్మీ లు మాట్లాడుతూ ఓడినా, గెలిచిన ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే ప్రజానాయకుడు జీవన్‌రెడ్డి అని కొనియాడారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించారని అలాగే ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 47,48 వార్డు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటే, కుంగ్ ఫు పోటీల్లో ఐపిఎస్ విద్యార్థుల ప్రతిభ




ప్రజాపక్షం / సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే,కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 14వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా, జి రిషి వర్ధన్, ఎం శ్రీహాన్, పి అభిరామ్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే ఇంతగానో దోహదపడుతుందని, అదేవిధంగా త్వరలో కరాటే సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో సంప్రదించాలని అన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాదారులకు ముందస్తు ప్రణాళిక సమావేశం

ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని విత్తన, ఎరువుల దుకాణాదారులకు ప్రస్తుత వానాకాలం సీజన్‌లో విత్తనాలు అమ్మేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై ఇంచార్జీ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వి. లావణ్య వివరించారు. ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు అమ్మితే వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దీపిక, ఏఈవోలు నరేష్, శ్యాం, డీలర్లు ఉన్నారు.

## ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పార్లమెంట్ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం(ఎఫ్.ఎస్.టీ),వీడియో వివింగ్ టీం(వీవీటి),స్టాటిక్స్ సర్వేలయిన్స్ టీం (ఎస్.ఎస్.టీ),లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో ఓటర్లను ప్రలోభపెట్టే వాగ్దానాలు ఎన్నికల సంఘం చట్టాలకు విరుద్ధమని,వాటిని నియంత్రించాలని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులెవరు పార్టీలకు అనుకూలంగా కార్యక్రమాలలో పాల్గొన్నరాదని,సామాజిక మాధ్యమాల్లో పార్టీల అనుకూల,వ్యతిరేఖ పోస్టులు పెట్టరాదని అన్నారు.ఎన్నికలకు 48 గంటల ముందు నుంచి ఎటువంటి ప్రచార కార్యక్రమాలకు అనుమతి లేదని అన్నారు.పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలో పార్టీల ప్రచారం నిషేధమని తెలిపారు.రాత్రి 10 గంటలు దాటితే ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. సరైన పత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు



తీసుకెళ్లరాదని తెలిపారు.అనంతరం సీ విజిల యాప్ పై,ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950 పై అధికారులకు ఈడీఎం నదీమ్ అవగాహనా కల్పించారు.సీ విజిల్ లో వచ్చిన ఫిర్యాదులపై ఖచ్చితంగా వంద నిమిషాల్లోపు పరిష్కరించేలా ఉండాలని అన్నారు.సీవిజిల్ యాప్ అంశాంపై క్లుప్తంగా వివరించారు.ఈ ఎస్ఎంఎస్ యాప్ గురించి అధికారులకు అవగాహనా కలిపించారు.వాహనాల తనిఖీల సమయంలో పట్టుబద్ధ నగదు,ఇతర వస్తువులకు సంబందించిన వివరాల నమోదు ప్రక్రియను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీ ఎల్ ఎం టీ లు శ్రీనివాస్,ఎఫ్.ఎస్.టీ.లు, వివిటీ లు స్టాటిక్స్ ఎస్.ఎస్.టీ.లు పాల్గొన్నారు.

## ఇసుక పర్మిషన్ ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

ప్రజాపక్షం/ముత్తారం : చెక్ డ్యామ్‌ల పేరుతో ఇసుక పర్మిషన్ ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అక్రమ ఇసుక రవాణా జరిగింది పుట్ట మధు కనుసైగల్లోనే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ లు అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గుడ్డలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీలు మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక ఉనికి చాటుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తమ నేతలు మంత్రి శ్రీధర్ బాబు, యువ నాయకులు శ్రీను బాబుపై జడ్పీ చైర్మన్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలో మానేరు నుంచి ఇసుక లోడు తో వెళ్తున్న లారీలను ఆపి డ్రైవర్లతో మాట్లాడారు. డ్రైవర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అధిక లోడుతూ లారీలలో ఇసుక తరలించడం లేదని, గత ప్రభుత్వంలోనే అలా జరిగిందని తెలిపారు.



గత రెండు సంవత్సర క్రితం నుండి చెక్ డ్యామ్ ల పేరుతో ఇసుకను లారీలలో తరలిస్తుండగా ఇసుకను తరలించే లారీలలో పరిమితి మించి ఇసుకను తరలిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడింది పుట్ట మధు కాదా వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇసుక లారీల తరలింపులో ఒక కిలో ఇసుక కూడా పర్మిషన్ మించి పోవడం లేదని సదానందం,బాలాజీ లు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడు బోడ రత్నాకర్, నాయకులు రాపల్లి రామన్న, లక్కం ప్రభాకర్, ఆ కోజు అశోక్ చారి, చెలకల ఓదెలు యాదవ్, చల్ల సది, తాడవేణి శంకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరం ఓటేద్దాం

పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి గంగయ్య

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ నిర్వహించిన పలు స్వీప్ కార్యక్రమాలలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య పాల్గొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీ, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా పోలింగ్ లో పాల్గొనాలని, ప్రజలను చైతన్య పరిచేందుకు ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన ఓటు హక్కుతో మన పాలకులకు ఎన్నుకోవడం జరుగుతుందని, మే13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును విని



యోగించుకోవాలని ఆయన కోరారు.బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో* స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సి.డి.పి.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలిన స్వాగతతోరణం

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాపక్షం / ధర్మపురి : ధర్మపురి పట్టణంలో బ్రహ్మోత్సవాల సమయంలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా గాలివీచడంతో ఒక్కసారిగా రోడ్డుపై కూలింది. ఆ సమయంలో ఎవరూ రోడ్డుపై లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ధర్మపురి పట్టణంలో గత నెల 20 నుండి ఈ నెల 1 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఆ సమయంలో భక్తులకు స్వాగతం పలుకుతూ ఆలయ పక్షాన బిర్లా సిమెంట్ కంపెనీ సౌజన్యంతో ప్రధాన రహదారులపై స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. జాతర ముగిసి పక్షం రోజులైన వాటిని తొలగించకపోవడం వల్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## భజన కార్యక్రమంలో మంత్రి

ప్రజాపక్షం /రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భక్తులతో కలిసి భజన కార్యక్రమం పాల్గొని పాటలను పాడారు. రాజాపూర్ గ్రామంలోని నూతన శ్రీ భక్తాంజనేయ స్వామి నూతనంగా నిర్మించారు. దీనిలో భాగంగా గత నాలుగు రోజులుగా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. చివరి రోజు ప్రతిష్టాపన పూర్తి కావడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో టెంకాయ సమర్పించి స్వామివారి వద్ద మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఆలయంలో భజన చేస్తుండగా వారితో కూర్చొని భజన కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే ఆలయ కమిటీ వారు ముకుంద రాజన్న గడ్డి రమేష్ లు మంత్రి శ్రీధర్ బాబును శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు కటకం రవీందర్ తోపాటు ప్రజలు పాల్గొన్నారు.



## తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాపక్షం /ముత్తారం : వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిపిఓ ఆశాలత అధికారులను హెచ్చరించారు. మంగళవారం ముత్తారం మండలంలోని పారుపల్లి, ముత్తారం గ్రామాలతో పాటు ఓడేడు గ్రామాన్ని డిపిఓ ఆశలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లోని పలు వీధుల్లో తిరుగుతూ పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరా లో ఏమైనా లీకేజీలు ఉన్నట్లయితే ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, క్రిమిటోరియం, డంపింగ్ యార్డ్ లను డిపిఓ పరిశీలించారు. వారి వెంట ఎంపీ ఓ వేణుమాధవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్నతో పాటు తదితరులు ఉన్నారు.

## రాములోరి పెళ్లికి నృసింహుడి ఆలయ పక్షాన పట్టువస్త్రాలు

ప్రజాపక్షం / ధర్మపురి : శ్రీ రామనవమి పురస్కరించుకుని కరీంనగర్ జిల్లాలోని ఇల్లందకుంట రామాలయంలో బుధవారం జరగనున్న రాముల వారి కళ్యాణ మహోత్సవానికి ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం పక్షాన మంగళవారం పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఏటా జరిగే ఉత్సవాలలో స్వామివారి కళ్యాణానికి ధర్మపురి నృసింహ ఆలయం పక్షాన పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుండగా, ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు ముత్యాల శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాస్ చార్యులు, జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి తదితరులు ఇల్లందకుంట ఆలయంలో అందజేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి శిక్షణ కార్యక్రమం

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ విధి విధానాలపైన శిక్షణ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరములో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ మండలం ప్రత్యేక అధికారి బోనగిరి నరేష్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఆదర్శ పాఠశాల కమిటీల బాధ్యతలు, వారు చేపట్టవలసిన పనుల వాటి ప్రాధాన్యత వివరించారు. త్రాగు నీరు, మరుగు దొడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం, పాక్షిక మరమ్మతులు చేపట్టాలని, మధ్యాహ్న భోజన నిర్వహణ, విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులు, కమిటి చైర్మన్, సభ్యుల సహకారంతో సజావుగా నిర్వహణ చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, కమీషనర్ అనిల్ బాబు అర్బన్, రూరల్ ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్స్ మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్, ఎంపీఓ రవిబాబు, ఏఈలు, ఎంపీఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏపీఎం గంగాధర్, సిసిలు విఓలు, మెప్మా డిఎంసి సునీత, టిఎంసి రజిత, సిఓ రాధ, ఏఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంఐఎం చీఫ్ వాజుద్దీన్

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ యంఐయం చీఫ్ వాజుద్దీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు ఆద్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సంధర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వాజుద్దీన్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్

**ప్రజాపక్షం/జమ్మికుంట:** హైదరాబాద్‌లో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆద్వర్యంలో మంగళవారం జమ్మికుంట ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సంధర్భంగా నరేష్‌కు పార్టీ కండువా కప్పి ప్రణవ్ ఆహ్వానించారు. ఈ సంధర్భంగా శ్రీపతి నరేష్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నా రు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం తో హౌసింగ్ బోర్డు వరద సమస్య పరిష్కారం చేస్తానన్నారు. సహకరించిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, పత్తికృష్ణారెడ్డి, గూడెపు సారంగపాణి, దేశిని కోటి సదయ్య, గడ్డం దీక్షిత్‌లకు కృతజ్ఞతలు తెలియజేశా రు.

## భర్త ఆచూకీ తెలపాలని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామమ్మపల్లిలో కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్న కోలకని రాజయ్య ఈ నెల 9న రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఇప్పటివరకు తిరిగి రాలేదు. బంధువులను ఆరాతీసిన ఫలితం లేకపోవడంతో తన భర్త ఆచూకీ తెలపాలని కోలకని రజిత మంగళవారం జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రాజయ్యకు బార్య, ఒక కూతురు ఉంది. గత రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, ఎన్నో హాస్పిటల్స్ చూపించానని, మందులు వాడుతున్నాడని, అప్పుడప్పుడూ మనసు బాగాలేదని వెళ్తూ తిరిగి వచ్చేవాడని తెలిపింది.



# 18 నుంచి కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పక్షాన బరిలో నిలవనున్న అభ్యర్థి ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు, ఇంచార్జిలతో కలిసి ఈ నెల 18 నుంచి వరుసగా 4 రోజుల పాటు నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు తెలిపారు. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు మానకొండూర్ నియోజకవర్గంలోని సాయిరాం గార్డెన్స్(కొత్తపల్లి)లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం లో పట్టణంలోని వెంకటసాయి గార్డెన్స్‌లో, 19న ఉదయం 11 గంటలకు హుస్నాబాద్‌లోని శుభం గార్డెన్స్, మద్యాహ్నం 2 గంటలకు సిరిసిల్ల నియోజకవర్గంలో, 20న ఉదయం 10 గంటలకు వేములవాడ నియోజకవర్గంలో, మద్యాహ్నం 2 గంటలకు చొప్పదండి నియోజకవర్గంలో, 21న ఉదయం 10 గంటల నుంచి కరీంనగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశాలలో బ్లాక్, మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల, సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొనాలని కోరారు.

## పెగడపల్లిలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోళ్ల జాడేదీ?



**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లను పూర్తిస్థాయిలో ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో సుమారు 11,222 మంది రైతులు 20,852 ఎకరాల వరి పంటను సాగు చేశారు. వరి కోతలు ప్రారంభించి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రోజుల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదు. మండలంలో మొత్తం 28 ధాన్యం కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ఇప్ప టివరకు కేవలం 10 కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వరి ధాన్యాన్ని తూకం వేసి, తూకం వేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు లారీలలో రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న వరిధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్‌మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు. ఐకెపి సెంటర్లలో 160 టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, పిఏసిఎస్ నందగిరి సెంటర్లలో 80 టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, పిఏసిఎస్ పెగడపల్లి సెంటర్లలో 38 టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, పిఏసిఎస్ నంచర్ల సెంటర్‌లో 160 టార్పాలిన్ కవర్లు ఉన్నాయని, గన్నీ బ్యాగులు ఐకెపి వద్ద 30వేలు, పెగడపల్లి సొసైటీలో 50వేలు, నంచర్ల సొసైటీలో 32వేలు, నందగిరి సొసైటీ లో 16వేలు అందుబాటులో ఉన్నాయని సంబంధిత అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తే వేటు తప్పదు

### జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాహుల్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జిల్లా కు చెందిన కాంగ్రెస్ అగ్రనాయకత్వా న్ని, పార్టీ అంతర్గత విషయాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా సోషల్ మీడియా ఇతర ప్రచార మాద్యమాల ద్వారా అవాస్తవాలు ప్రచారం చేసిన వారు పార్టీ క్రమశిక్షణ చర్యలకు అర్హులుగా పరిగణింపబడతారని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాహుల్ పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలని, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ మండల స్థాయిలో గ్రామస్థాయిలో స్థానిక నాయకత్వంతో సమన్వయం చేసుకుని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ దేశ అభివృద్ధికి ప్రజల సమైక్యతకు కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేలా ప్రణాళికలను రూపొందించి ప్రచారం నిర్వహించాలని కోరారు.

## మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కేంద్రం లో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చి ప్రధానమంత్రి మోడీ కావడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. బిజెపి చిగురుమామిడి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాటు చిగురుమామిడి మండల కో ఆర్డినేటర్ అమరనేని ప్రదీప్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో పర్యటన చేస్తుండగా ప్రచారంలో అనేక మంది నరేంద్రమోడీకి తమ ఓటు అని ప్రజలు చెబుతున్నారని, ఐదేళ్లలో మోడీ దేశ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ అమలు చేశారని, ప్రస్తు ఎంపి ఎన్నికల్లోనూ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం అమలు చేస్తారన్నారు. భారతదేశాన్ని ఐదవ ఆర్థిక దేశంలో తీసుకుపోవడంలో నరేంద్ర మోడీ కీలక పాత్ర పోషించారన్నారు. వచ్చే ఐదేళ్లలో భారతదేశాన్ని మూడవ ఆర్థిక దేశంగా వృద్ధి చేసి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నారని, అందుకే మండలంలో అత్యధిక ఓట్లు వేసి బండి సంజయ్ గెలుపు ద్వారా మరోసారి మోదీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బూతు అధ్యక్షుడు సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, బొమ్మ, బరిగెల రమేష్, తదితరులున్నారు.



## బదిలీ అయిన పాఠశాలల్లో విధుల్లో చేరేందుకు ఆదేశాలివ్వాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** బదిలీ కాబడి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను విద్యాసంవత్సరం చివరి పని దినం ఏప్రిల్ 23న రిలీవ్ చేస్తూ బదిలీ అయిన పాఠశాలల్లో విధుల్లో చేరుటకు తగిన ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండల శాఖల ముఖ్య కార్యకర్తల సమావేశం హుజురాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఏరుకొండ నర్సింహస్వామి, జిల్లా అధ్యక్షుడు పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. 2023లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ బదిలీల్లో చాలా మంది ఉపాధ్యాయులు రిలీవ్ చేయబడకుండా ఉన్నారని, తద్వారా సుదూర ప్రాంతాల్లో విధులు నిర్వహించడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి, వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరి కిషన్ రెడ్డి, దేవోజు నాగరాజు, కర్ర గోపి, తోట వేణుగోపాల్, దానంపల్లి శ్రీనివాస్, పత్తెం శ్రీనివాస్, కొండాల్ రెడ్డి, జయశ్రీ, సీనియర్ నాయకులు డి.సుధాకర్, తదితరులున్నారు.



## అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి స్వగృహంలో ఘనంగా ఎదుర్కోళ్ల మహోత్సవం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో గల అల్ఫోర్స్ విద్యాసంస్థల నరేందర్‌రెడ్డి స్వగృహంలో శ్రీరామ నవమి సంధర్భంగా ఎదుర్కోళ్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాముడిని ఆదర్శంగా తీసుకుని ఉత్తమంగా జీవించాలని కోరుతూ ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేయాలని, ఎటువంటి స్వార్ధం పెంపొందించవద్దని కోరారు. నేటి పోటీ ప్రపంచంలో పోటీతత్వం పెరగడంతో చాలా మంది వారి యొక్క తల్లిదండ్రులను విస్మరిస్తున్నారని, ఎటువంటి శ్రద్ధ వహించకపోవడం శోచనీయమని, విచారకరమన్నారు. రాముడిని ప్రపంచంలో వివిధ రూపాలలో కొలుస్తూ ఆరాధించడం జరుగుతోందన్నారు. ఈ యేడాది శ్రీరామనవమిని చాలా వైభవంగా జరుపుకుంటారని, అందుకు ప్రధాన కారణం అయోధ్య రామమందిర ప్రారంభోత్సమని పేర్కొన్నారు. రామనామం చాలా శక్తివంతమైనదని తెలుపుతూ తల్లిదండ్రుల పట్ల వహించే శ్రద్ధకు మారుపేరు శ్రీరాముడని, సోధరభావానికి వారు పర్యాయపదమని చెప్పారు. ప్రతి యేడు మాదిరిగానే స్వగృహంలో వేద బ్రాహ్మణుల చేత శాస్త్రోక్తంగా జరిపించడం పవిత్రమైన ఘట్టమని వారు తెలిపారు. కార్యక్రమంలో సప్తగిరి కోదండరామమాలయం కార్యకర్తలు, రుత్వికులు, భక్తులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు...

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల జిలా గోవిందుపల్లెలోని మాధవరావు రిసెడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన సిబ్బంది. ఇండ్లలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వాటిని ఎలా ఎదుర్కోవాలి, ఎలా నివారించాలి ఇంట్లో గ్యాస్, ఎలక్ట్రికల్ ఫైర్ అయితే ఇలా అర్పే పద్దతుల కు గృహిణీలకు వివరించిన అగ్నిమాపక సిబ్బంది

# తక్కువ ధరకు ఫ్లాట్స్ ఇప్పిస్తానని మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## వేములవాడ డిఎస్‌పి నాగేంద్రాచారి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** హైదరాబాద్, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఓపెన్ ఫ్లాట్స్ తక్కువ ధరకి ఇప్పిస్తానని అమాయక ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వాసులు చేసి వారికి రిజిస్ట్రేషన్ చేయకుండా బేధరింపులకు పాల్పడిన మేరుగు బాబుని కొనరావుపేట్ పోలీస్‌లు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు డిఎస్‌పి నాగేంద్రాచారి మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో డిఎస్‌పి మాట్లాడారు. హైదరాబాద్, గజ్వేల్ పరిసర ప్రాంతాలలో తక్కువ ధరకే ఓపెన్ ప్లాట్స్ ఇప్పిస్తానని, ఉద్దేశ్యపూర్వకంగా అమాయకుల దగ్గర డబ్బులు వసూలు చేసి ఏ విధమైన రిజిస్ట్రేషన్ చేయకుండా మరియు వారి డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, ఆ విషయమై అడగడానికి వెళ్లిన బాధితులపై దాడికి ప్రయత్నించిన విషయమై కొనరావుపేట మండలానికి చెందిన మామిడిపల్లి గ్రామానికి చెందిన సాసాల పద్మ, రామన్నపేట గ్రామానికి చెందిన చెర్ల భూదవ్వ ల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి, సదరు నేరాలకు పాల్పడుతున్న కొలనూర్ గ్రామానికి చెందిన మేరుగు బాబు ను అదుపులోకి తీసుకొని విచారించగా, తను చేసిన నేరాలను ఒప్పుకొని, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తుల నుండి, హైదరాబాద్, గజ్వేల్ ప్రాంతాల్లో తక్కువ ధరకు ఓపెన్ ప్లాట్స్ ఇప్పిస్తానని, అతి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని నమ్మించి, వారి దగ్గర నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసి, తన స్వంత అవసరాలకు అట్టి డబ్బులను వాడుకొని, భాదితులకు రకరకాల కారణాలు చెప్తూ రిజిస్ట్రేషన్ వాయిదా వేసేవాడినని, ఎవరైనా డబ్బు బలవంతం చేస్తే చంపివేస్తనని బెదిరించేవాడినని తను చేసిన నేరం ఒప్పు కోవడంతో, అతడిని కోర్టు నందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్‌పి తెలిపారు.

# పరామర్శ



**ప్రజాపక్షం /రామగిరి :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడు జంగిలి అంజి ని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకురావాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కుటుంబ సభ్యులకు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జంగిలి కనకయ్య తమ్ముని కుమారుడు కాంగ్రెస్ కార్యకర్త అయిన జంగిలి అంజి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం రాత్రి పరామర్శించారు. తలకు తీవ్ర గాయాలయ్యాయి దీంతో అతని కరీంనగర్ ఆస్పత్రికి తరలించి గతంలో చికిత్స చేయించారు .ప్రస్తుతం అతను కోమా నుండి పూర్తిగా కోలుకోకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తీసుకురావాలని అచట మెరుగైన వైద్యం చేపిద్దామని తెలిపారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఈ ఆపద వచ్చిన అర్ధరాత్రి అయినా తనతో పాటు తన సోదరుడు శీను బాబు అందుబాటులో ఉండి సహాయం అందిస్తామని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, పిడుగు శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎం ఏ రఫిక్, మతిన్ ఖాన్, వడ్లకొండ మల్లేష్, జంగిలి గట్టయ్య, జంగిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూడో తరంతో ఆగదు.. నాలుగో తరం తీసుకువస్తారు

## దళితులకు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్

## పెద్దపల్లి ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం/ మంథని:** పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం కుటుంబం మూడో తరంతో ఆగదని నాలుగో తరాన్ని కూడా తీసుకువస్తారని బీఆర్ఎస్‌పార్టీ పెద్దపల్లిపార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం మంథని పట్టనంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి,జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్తాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి తాత, తండ్రి పోటీ చేసి పాలించాలని, మళ్లీ వారసుడిని తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. వారసత్వం ఇంతటితో ఆగదని మళ్లీ ప్రస్తుత అభ్యర్తి తనయుడిని సైతం నిలబెడుతారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే గొప్పగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే చేస్తుందని నమ్మిన ప్రజలకు నాలుగు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు అర్థం అయిందన్నారు. ఇక పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ఇక ఏమీ ఉండదని, పథకాలు,అభివృద్ధి చేయరని ఆయన తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు దాటినా పథకాలు అమలు చేయడంలేదని, కేవలం మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టి ఆర్టీసీ సంస్థను నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆనాడు నష్టాల ఊబిలో ఉన్న ఆర్టీసీ సంస్థ బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కాపాడి కార్మికులకు, సంస్థకు అండగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ పాలకులకు మాత్రం ఎండిన పంటలు కన్పించడంలేదన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడైనా ఒక్క ఎకరం ఎండిపోయిందా అని ప్రశ్నించారు. ఎకరం ఎండిపోకుండా ఆయా ప్రాంతాల్లోని నాయకులు రైతులకు రక్షణగా నిలిచి సాగునీరు అందించిన చరిత్ర మనదేనని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు గొప్పగా ఆలోచన చేసి మంచినిర్ణయం తీసుకోవాలని, బాధ్యత లేని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తాను ఎంపీగా గెలిస్తే ఈప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రజలకు అండగా నిలుస్తానని, అభివృద్ధి , ప్రజా సేవ లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన హామీ ఇచ్చారు.

# ఇసుక మాఫియా నడిపించిన చరిత్ర ఎవరిది

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సతీష్

**ప్రజాపక్షం/మంథని:** పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఇసుక మాఫియా నడిపించిన చరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసునని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం వరకు ఇసుక క్వారీలు, ఇసుక లారీలను నడిపించి అనేక ప్రమాదాలకు కారణమైంది ఎవరో గుర్తు ఎరుగాలన్నారు. మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి చిధ్రమైతే దానికి ఇసుక లారీలు కారణమంటూ మంథని మాజీ ఎమ్మెల్యే




ఆరోపణలు చేయడం ఆయన అవివేకమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు మాత్రమే అయిందని, అప్పటికే అనేక క్వారీల గడువు ముగిసిందని, కేవలం రెండు క్వారీలు మాత్రమే నడుస్తున్నాయని అన్నారు.

**ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం : పెండ్రు రమ సురేష్‌రెడ్డి**

మున్సిపల్ పరిధిలోనిప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు తీసుకున్న తాను మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో మంథని అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియా జోరుగా సాగిందని, ఇసుక లారీలతో ఎంతో మంది ప్రాణాలు తీసిన చరిత్ర వారిదేనని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే రవి, కుర్ర లింగయ్య, నాయకులు గుండాపాపారావు, వేముల సమ్మయ్య, కొట్టే రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**ప్రజాపక్షం /రామగిరి :** కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు కాంగ్రెస్ శ్రేణులు ఇతవు పలికారు. అధికారం కోల్పోగానే, ఇష్టారీతిన మాట్లాడి ఉన్న విలువను తనకు తానే మంట కలుపుకుంటున్నాడని నాయకులు ఎద్దేవా చేశారు. మంగళవారం రామగిరి మండలం లద్నపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జెడ్పీచైర్మన్ గా పుట్ట మధుఉన్నసమయంలోనే అధిక లోడ్ తో నడిచిన ఇసుక లారీలతో ధ్వంసమైన రహదారులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో జరిగినట్టు చూపించి మాట్లాడటం చూస్తుంటే పుట్ట మధుకు నిజంగానే మతి భ్రమించిదేమో అనిపిస్తుందన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ఏనాడు ఇసుక లారీల వల్ల జరిగిన నష్టాలపై, పోయిన ప్రాణాలపై జరిగిన ప్రమాదాలపై పెదవి విప్పని నాయకుడు కాంగ్రెస్ ప్రజా పాలనను ఓర్వ లేక పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డిపాజిట్ ఓట్ల



కొరకు మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు పై అక్కసు వెళ్ళగకుతున్నారని దుయ్యబట్టారు.మతి భ్రమించి మాట్లాడిన పుట్ట మధు అసత్యపు వ్యాఖ్యలకు సాక్ష్యంగా నిలిచిన రహదారికి వినతిపత్రం అందజేశారు. రహదారి ఎప్పుడు ధ్వంసం అయిందో మీ పార్టీ నాయకులనైన అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరేల్ళి కొమురయ్య గౌడ్, బీవీ స్వామి గౌడ్, మాజీ ఎంపీటీసి ముస్త్యాల శ్రీనివాస్, కాంగ్రెసు నాయకులు కొరకొప్పుల తులసీ రాం,సెంటినరి కాలని టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణులు ఇంటింటికీ ప్రచారం

**ప్రజాపక్షం/జమ్మికుంట :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ ఎంపిగా బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌కు మద్దతుగా జమ్మికుంట పట్టణంలో బిజెపి శ్రేణులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఆబాది జమ్మికుంట 13వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యధికంగా దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస దేశాన్ని అభివృద్ధి చేయకుండా స్కామ్‌లతో దేశాన్ని అధోగతి పాలు చేసిందని దుయ్యబట్టారు. గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేవిధంగా మోడీ ప్రభుత్వం కృషి చేసిందని కొమ్ము అశోక్ తెలిపారు.

# 22న కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి

## అదనపు కలెక్టర్ దివాకర




**ప్రజాపక్షం/మల్యాలః** మంగళవారం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయ సమావేశ సమందిరంలో వివిధ శాఖల అధికారులతో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవముల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ఈనెల 22 నుండి 24 వ తేదివరకు కొండగట్టులో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను సకాలంలో సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో అధిక ప్రాధాన్యత కల్పించాలని అందుకు ఎక్కువ మొత్తంలో చలివేంద్రాలను భక్తులు వెళ్లే దారుల వెంబడి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కంట్రోల్ రూం మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులకు సంబంధించి జిల్లా పంచాయితీ అధికారి నేతృత్వంలో విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమాల నిర్వహణ బాధ్యత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి, డిప్యూటి సీఈవోల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని భక్తులు ప్రసాదం కొనుగోలుకు ఎక్కువ మొత్తంలో కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో పి. మధుసూధన్, డీఎస్పీ రఘుచందర్, ఆలయ ఈవో ఏ చంద్రశేఖర్, జిల్లా పంచాయితీ అధికారి దేవరాజ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి. పి. శ్రీధర్, జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్లు, ఆలయ ఈవో చంద్రశేఖర్, తహసీల్దార్ మునీంధర్, మల్యాల సీఐ నీలం రవి, ఎంపీడివో స్వాతి, ఆర్ఐ తిరుపతి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న భోజనంలో నాణ్యత పాటించాలని డిపిఓ ఆశలత అన్నారు. ముత్తారం మండలం ఓడేడు ప్రభుత్వ పాఠశాలను మంగళవారం డిపిఓ జ్యోతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ విద్యార్థులకు రుచితో కూడిన నాణ్యమైన భోజనం పెట్టాలని అలాకాకుండా విద్యార్థులకు ఉడికి, ఉడకని భోజనాన్ని పెట్టవద్దని మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధ్యాపకులకు, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు సూచించారు. కాగా మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు తమకు సుమారుగా రెండు నెలలుగా డబ్బులు రావడం లేదని డిపిఓ దృష్టికి తీసుకుపోగా డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని భోజనం నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల సంబంధించిన పలు రికార్డులను హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. డిపిఓ ఆశలత వెంట ఎంపీ ఓ వేణుమాధవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న, తదితరులు ఉన్నారు.

# శ్రీరామనవమికి ముస్తాబైన ఆలయాలు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** శ్రీరామనవమిని పురస్కరించుకోని బుధవారం సీతారాముల కళ్యాణం కోసం జగిత్యాల జిల్లాలోని ఆలయాలు రంగు రంగుల విద్యుత్ దీపాలు అమర్చడంతో పాటు ఆలయాలకు నూతనంగా రంగులు వేసి నిర్వహకులు ముస్తాబు చేశారు. సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపించేందుకు జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం విద్యుద్దీపాలతో చలువ పందిల్లు వేయడమే కాకుండా మంచినీటి వసతి కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం పక్షాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.